

మంత్రి రాజనర్సింహను సన్మానిస్తున్న టీపీసీసీ ఉపాధ్యక్షుడు రమేశ్

మంత్రి దామోదరను కలిసిన టీపీసీసీ ఉపాధ్యక్షుడు

హైదర్‌నగర్, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): ప్రకాశ్‌నగర్, బేగంపేటలోని రామలింగేశ్వరస్వామి ఆలయ పునర్ అభివృద్ధి ప్రణాళికపై టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కాంగ్రెస్ కూకట్‌పల్లి ఇన్‌చార్జి బండి రమేష్ శనివారం మంత్రి దామోదర్ రాజనర్సింహను ఆయన నివాసంలో కలిసి సన్మానించారు. అనంతరం విశాల్‌తో కలిసి రమేశ్ ఆలయ అభివృద్ధి ప్రతిపాదన పత్రాన్ని మంత్రికి అందించారు. దేవాదాయ మంత్రి కొండా సురేఖతో మాట్లాడతానని దామోదర రాజనర్సింహ టీపీసీసీ ఉపాధ్యక్షుడు రమేశ్‌కు హామీనిచ్చారు. ఆయన వెంట ఆలయ అర్చకులు సదాశివం, శేఖర్ గురుస్వామి, చిరంజీవి, కృష్ణారావు తదితరులు ఉన్నారు.



జెండా ఊపి రన్‌ను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ శ్రీనివాసరావు

వ్యాయామం తప్పనిసరి: కార్పొరేటర్ శ్రీనివాసరావు

హైదర్‌నగర్, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): ఆరోగ్యానికి వ్యాయామం తప్పనిసరి అని, రోజులో కొంత సమయాన్ని వ్యాయామానికి కేటాయించాలని కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు అన్నారు. హైదర్‌నగర్ డివిజన్ శ్రీచైతన్య స్కూల్ నిజాంపేట్ రోడ్డు బ్రాంచ్ ఆధ్వర్యంలో శనివారం ఫిట్ ఇండియా మూమెంట్ 2కే రన్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి కార్పొరేటర్ శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా హాజరై జెండా ఊపి రన్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, రన్ శారీరక ఆరోగ్యాన్ని పెంపొందించే మంచి కార్యక్రమమన్నారు. ఈ కార్యక్రమంలో చైతన్య స్కూల్ ఏజీఎం శివరామకృష్ణ, ఆర్ఐ పద్మజ, శ్రీనివాస్‌రెడ్డి, జోనల్ కో ఆర్డినేటర్ మురళీకృష్ణ, ప్రిన్సిపాల్ సింధూష, డీన్ సునీల్, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



శిక్షణకు హాజరైన ప్రీ ప్రైమరీ ఉపాధ్యాయులతో జిల్లా క్వాలిటీ కో ఆర్డినేటర్ రవీందర్‌రాజు

ప్రీ ప్రైమరీ టీచర్లకు ముగిసిన శిక్షణ

కూకట్‌పల్లి, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): ప్రాథమిక పాఠశాలలకు అనుబంధంగా ఉన్న ప్రీ ప్రైమరీ పాఠశాలలో విద్యార్థులకు చక్కని విద్య అందించాలని మేడ్చల్ జిల్లా క్వాలిటీ కో ఆర్డినేటర్ రవీందర్‌రాజు సూచించారు. కూకట్‌పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రీ ప్రైమరీ టీచర్లకు నిర్వహించిన ఐదు రోజుల శిక్షణ శనివారంతో ముగిసింది. ముగింపు కార్యక్రమానికి హాజరైన రవీందర్‌రాజు టీచర్లకు పలు సూచనలు చేశారు. పూర్వ ప్రాథమిక పాఠశాలలో పిల్లల సంఖ్య పెంచేలా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. ఏఎస్ఓ అయ్యన్న, కూకట్‌పల్లి ఎంఈఓ కిషన్, డీఆర్ఎస్సీ స్వాతిరెడ్డి, స్వప్న పాల్గొన్నారు.

నేడు ఉచిత యోగా తరగతులు ప్రారంభం

కేపీహెచ్‌బీకాలనీ, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): వేదాశ్రమ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత ధ్యాన, యోగ, ఆయుర్వేద శిక్షణ తరగతులు నేటి నుంచి ప్రారంభమవుతాయని నిర్వాహకులు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. కేపీహెచ్‌బీ మూడోఫేజ్‌లోని వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయ ప్రాంగణంలో ఈ నెల 30 నుంచి పది రోజుల పాటు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు వారు పేర్కొన్నారు. ఆదివారం సాయంత్రం 6 గంటలకు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు హాజరై శిక్షణ తరగతులను ప్రారంభిస్తారని తెలిపారు. ఈ అవకాశాన్ని కేపీహెచ్‌బీ పరిసర ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు సూచించారు.

కేపీహెచ్‌బీలో సీపీ అవినాష్ మహంతి ఆకస్మిక తనిఖీ



కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డు ప్రాంతంలో సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి జాయింట్ సీపీ గజరావు భూపాల్‌తో కలిసి పర్యటించారు. కేపీహెచ్‌బీ కాలనీలోని రోడ్డు నంబర్ 1, 5 లోని షాపింగ్‌మాల్స్ హాస్టల్స్ వద్ద రోడ్లపై వాహనాలను ఇష్టానుసారంగా పార్క్ చేయడంపై సీపీ ఆగ్రహం వ్యక్తం చేశారు. రోడ్లపై, ఫుట్‌పాత్‌లపై అక్రమంగా పార్కింగ్ చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. తనిఖీల్లో అదనపు డీసీపీ వీరన్న, కూకట్‌పల్లి ఏసీపీ రవికిరణ్‌రెడ్డి, ట్రాఫిక్ ఏసీపీ వెంకటయ్య, కేపీహెచ్‌బీ సీఐ రాజశేఖర్‌రెడ్డి, ట్రాఫిక్ సీఐ జానయ్య తదితరులు పాల్గొన్నారు.

- హైదర్‌నగర్, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి)

ట్రక్ పార్కు వేలానికి రంగం సిద్ధం..!

కూకట్‌పల్లిలో 16 ఎకరాల విస్తీర్ణంలో ట్రక్‌పార్కు

- వేలం వద్దంటున్న ప్రజాప్రతినిధులు, స్థానికులు
- క్రీడా మైదానాలకు కేటాయించాలంటున్న ఎమ్మెల్యే



కూకట్‌పల్లి, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): కేపీహెచ్‌బీ (కూకట్‌పల్లి హౌసింగ్‌బోర్డు) తరహాలో కూకట్‌పల్లిలో ముంబయి జాతీయ రహదారికి ఆనుకుని 16 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ట్రక్ పార్కు స్థలాన్ని వేలం వేసేందుకు హుడా అధికారులు రంగం సిద్ధం చేస్తున్నారు. డిసెంబర్ 5న బహిరంగ వేలం వేయడానికి హుడా అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్టు వినికిడి. ఇందుకు ఎకరా ధర రూ.75కోట్లుగా నిర్ధారించినట్టు సమాచారం. విషయం తెలుసుకున్న ప్రజాప్రతినిధులు, స్థానికులు ట్రక్ పార్కు స్థలాన్ని వేలం వేయొద్దంటున్నారు. ట్రక్ పార్కు స్థలంపై ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు స్పందించారు. ఈ స్థలాన్ని పచ్చని పార్కులు, క్రీడా మైదానాలకు వినియోగించాలని అధికారులకు సూచించారు.

భారీ వాహనాల కోసం..

కూకట్‌పల్లి నడిబొడ్డున ముంబయి జాతీయ రహదారికి ఆనుకుని ఉన్న ట్రక్ పార్కు 16 ఎకరాల విస్తీర్ణంలో ఉంది. దేశంలోని నలుమూలల నుంచి ముంబయి జాతీయ రహదారి మీదుగా వచ్చిన భారీ ట్రక్కులు, లారీలు, ట్రావెల్స్, ఇతర భారీ వాహనాలు ఈ ట్రక్‌పార్కులో పార్కింగ్ చేసుకునేలా అధికారులు ఏర్పాట్లు చేశారు. దీంతో ఎక్కడెక్కడ నుంచి వచ్చే భారీ వాహనాలు ట్రక్ పార్కులో పార్కింగ్ చేసి డ్రైవర్లు సేద తీరేవారు. ఇప్పటి వరకు బాగానే ఉన్నా ట్రాఫిక్ ఇబ్బందులవుతున్నాయన్నా సాకు చూపి అధికారులు ట్రక్ పార్కు స్థలం వేలానికి సిద్ధమవుతున్నారు.

పటాన్‌చెరుకు ట్రక్ పార్కు..

హైదరాబాద్‌కు వచ్చే వందలాది వాహనాలు, ట్రక్కులతో ట్రాఫిక్ చిక్కులు వస్తున్నాయని గ్రహించిన ప్రభుత్వం పటాన్‌చెరువు సమీపానికి ట్రక్ పార్కును మారుస్తున్నారు. ఇదే అదునుగా భావించిన హుడా అధికారులు ట్రక్ పార్కు స్థలాన్ని వేలం వేయడానికి సిద్ధమవ్వడమే కాదు అందుకు తేదీ కూడా ఫిక్స్ చేశారు. ఎకరా రూ.75కోట్లుగా నిర్ధారించి డిసెంబర్ 5న వేలం వేయనున్నారు. మరో రెండు రోజుల్లో నోటిఫికేషన్ కూడా ఇస్తారని ప్రచారం జరుగుతుంది. కూకట్‌పల్లి నడిబొడ్డున్న ఉన్న ఈ స్థలాన్ని వేలం వేయొద్దని స్థానికులు, ప్రజాప్రతినిధులు ఇప్పటికే పలుమార్లు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

ఎన్టీఆర్ హయాంలో 33 ఎకరాలు కేటాయింపు..

1985లో నందమూరి తారాకరామారావు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో కూకట్‌పల్లి, మూసాపేట గ్రామాల పరిధిలో ఉన్న 121-141, 146-148, 155 - 157 సర్వే నంబర్లలో ఉన్న 33ఎకరాల 23గుంటల భూమిని ట్రక్‌పార్కుకు కేటాయించారు. అనంతరం 2006లో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో సుమారు 10 ఎకరాల స్థలాన్ని మెట్రో క్యాష్ అండ్ క్యారీ సంస్థకు 99 ఏళ్లకు లీజుకు ఇచ్చారు.



కూకట్‌పల్లిలో ఉన్న ట్రక్ పార్కు

ప్రజాప్రయోజనాలకు కేటాయించండి



కూకట్‌పల్లిలో ఎటు చూసిన బహుళ అంతస్తులు వెలిశాయి. కాంక్రీట్ జంగల్‌గా మారిన ఈ ప్రాంతంలో అందరికీ అనువైన స్థలంలో ఉన్న ట్రక్‌పార్కు వేలం వేసే నిర్ణయాన్ని పూర్తిగా వ్యతిరేకిస్తున్నాం. ఈ స్థలాన్ని పిల్లలు, యువకులు ఆడుకునేందుకు క్రీడా మైదానం కోసం, అలాగే సీనియర్ సిటిజన్స్ సేద తీరేందుకు పచ్చని పార్కుల కోసం స్థలాన్ని కేటాయించాలి. కూకట్‌పల్లి నియోజకవర్గ ప్రజల ప్రయోజనాలకు మాత్రమే ఈ స్థలాలను కేటాయించాలి.

- మాధవరం కృష్ణారావు, కూకట్‌పల్లి ఎమ్మెల్యే

జర్నలిస్టులకు టీయూడబ్ల్యూజే అండ

- యూనియన్ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు బాలరాజు
- జర్నలిస్ట్ మహాధర్నా కరపత్రం ఆవిష్కరణ



జర్నలిస్ట్ మహాధర్నా కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న టీయూడబ్ల్యూజే నాయకులు, జర్నలిస్టులు

హైదర్‌నగర్, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): జర్నలిస్టులకు టీయూడబ్ల్యూజే అండగా ఉంటుందని సంఘం మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు గడ్డమీది బాలరాజు అన్నారు. కూకట్‌పల్లి ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో శనివారం కేపీహెచ్‌బీ కాలనీ రోడ్ నంబర్ 1లోని గాంధీ విగ్రహం వద్ద జర్నలిస్ట్ మహాధర్నా కరపత్రాన్ని రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు మామిడాల రవీందర్‌రెడ్డితో కలిసి వారు ఆవిష్కరించారు. అనంతరం బాలరాజు మాట్లాడుతూ, జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం టీయూడబ్ల్యూజే ప్రభుత్వంతో పోరాడుతుందన్నారు. నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం, నేటి కాంగ్రెస్ ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యలను గాలికి వదిలేశాయని ఆరోపించారు. ఎన్నికల వేళ జర్నలిస్టులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం డిసెంబర్ 3న సమాచార కార్యాలయం ముందు ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు, హెల్త్‌కార్డులు, ఇళ్ల స్థలాలను వెంటనే అందజేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని బాలరాజు డిమాండ్ చేశారు. మేడ్చల్ జిల్లా క్రమశిక్షణ కమిటీ కన్వీనర్ పరమేష్, కూకట్‌పల్లి ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు కరీమ్, జిల్లా నాయకుడు గంగరాజు, రాము, చంద్రకుమార్, హరిబాబు, ప్రవీణ్, సాగర్‌రెడ్డి, రాజు, వెంకటేష్, రాకేష్, హరి, వెంకటేష్, హరికృష్ణ, ఆనంద్, చంద్రకాంత్‌రెడ్డి, శ్రీకాంత్, పవన్, మారుతిసాగర్, సోమిరెడ్డి, అనిల్ పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అకడమిక్ ఆడిట్



అకడమిక్ ఆడిట్ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా.చందన తదితరులు

కేపీహెచ్‌బీకాలనీ, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం అకడమిక్ ఆడిట్ నిర్వహించారు. ప్రిన్సిపాల్ డా.నక్కా చందన ఆధ్వర్యంలో బడంగ్‌పేట్ ప్రిన్సిపాల్ డా.ప్రసాద్, ఇబ్రహీంపట్నం సీనియర్ అధ్యాపకులు డా.సురేష్ 2022-23, 2023-24 విద్యా సంవత్సరాలకు సంబంధించి అకడమిక్ ఆడిట్ కార్యక్రమం నిర్వహించారు. న్యాక్ అక్రిడేషన్‌కు వెళ్లాల్సిన ఆవశ్యకతను గుర్తు చేశారు. కళాశాలలో మౌలిక వసతులు, విద్యార్థులకు మెరుగైన బోధన కోసం ఫ్యాకల్టీతో సమీక్షించి, ఆడిట్ కమిటీ ఇచ్చిన సూచనలు, సలహాలను పరిగణలోకి తీసుకొని అమలు చేస్తామని ప్రిన్సిపాల్ చందన పేర్కొన్నారు. కార్యక్రమంలో వైస్‌ప్రిన్సిపాల్ డా.కరుణాకర్, అకడమిక్ కోఆర్డినేటర్ సాయి, ఏడు కొండలు తదితరులు పాల్గొన్నారు.

మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట: ఎమ్మెల్యే గాంధీ



చెరువు ప్రాంతాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే గాంధీ తదితరులు

గచ్చిబౌలి, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): నియోజకవర్గంలోని ప్రతీ కాలనీలో మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేస్తున్నామని పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. శనివారం కొండాపూర్ డివిజన్ పరిధిలోని బంజారా బస్తీ కాలనీలో రూ.19.90లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులకు కార్పొరేటర్ హమీద్‌పటేల్‌తో కలిసి ఎమ్మెల్యే గాంధీ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అభివృద్ధి పనులు నాణ్యత ప్రమాణాలతో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. సీఎం మార్గదర్శకత్వంలో, మంత్రి శ్రీధర్‌బాబు సహకారంతో నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామన్నారు. సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని ఎమ్మెల్యే గాంధీ పేర్కొన్నారు.

చెరువు అభివృద్ధి పనుల పరిశీలన..

మియాపూర్, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): మల్లిగవాడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేపడుతున్న పనులతో ఖైదమ్మ కుంట చెరువు సుందరవనంగా మారుతుందని ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. చెరువు వద్ద జరుగుతున్న పనులను శనివారం ఇంజనీరింగ్ విభాగం అధికారులు, సీనియర్ నాయకుడు బాలింగ్ గౌతమ్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాబోయే వర్షాకాలం లోపు పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. చెరువు కట్ట పటిష్టం, మురుగు నీరు కలవకుండా చెరువు చుట్టూ కాల్వల నిర్మాణం, ఫెన్సింగ్, అలుగు మరమ్మతులు, వాకింగ్ ట్రాక్ ఏర్పాటు వంటి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. చెరువుల పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. ఇరిగేషన్ ఏఈ రాజశేఖర్, శ్రీదేవి, ప్రతాప్, జలమండలి మేనేజర్ శ్రీహరి, సుదేశ్, సాదిక్ పాల్గొన్నారు.

కారు ఢీకొని ట్యాంకర్ డ్రైవర్ మృతి

హైదర్‌నగర్, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): కారు ఢీకొన్న ఘటనలో ట్యాంకర్ డ్రైవర్ మృతి చెందాడు. ఈ సంఘటన కేపీహెచ్‌బీ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఉప్పల్‌కు చెందిన బండి సంతోష్‌కుమార్(44) స్టాన్లీ ఇంజనీరింగ్ కళాశాలలో బస్సు డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. బతుకుదెరువు కోసం శుక్రవారం రాత్రి ట్యాంకర్ డ్యూటీ చేయడానికి కూకట్‌పల్లి వెళ్లాడు. శనివారం వేకువజామున 5 గంటల సమయంలో కేపీహెచ్‌బీ మెట్రోస్టేషన్ వద్ద స్టేషన్‌కు చెందిన సంపులో నీరు పోస్తుండగా వెనుక నుంచి వేగంగా వచ్చిన కారు అదుపుతప్పి సంతోష్‌ను ఢీ కొట్టింది. తీవ్ర గాయాలపాలైన సంతోష్ అక్కడికక్కడే మృతి చెందాడు. స్థానికులు కారు నడుపుతున్న సాయికిరణ్(27) అనే యువకుడిని పట్టుకుని పోలీసులకు అప్పగించారు. పోలీసులు సాయికిరణ్‌కు బ్రీత్ ఎనలైజర్ పరీక్ష నిర్వహించగా మద్యం తాగినట్లు గుర్తించారు. సంతోష్ భార్య మంజుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఫొటోగ్రాఫర్‌గా పనిచేసే సాయికిరణ్ చాంద్రాయాణగుట్టకు చెందిన సీఆర్‌పీఎఫ్ ఎస్ఐ కొడుకు అని, తమకు న్యాయం చేయాలని బాధితులు పోలీసులను కోరారు.



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న మహేందర్ రాథోడ్

అవగాహనతోనే సైబర్ నేరాల నియంత్రణ

హైటెక్‌సిటీ, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): అవగాహనతోనే సైబర్ నేరాల నియంత్రణ సాధ్యమని ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ డాక్టర్ మహేందర్ రాథోడ్ ప్రజలకు సూచించారు. సామాజిక బాధ్యతలో భాగంగా హైటెక్ సిటీ సత్వ నాలెడ్జ్ సిటీలోని టంపెస్టు అడ్వర్‌టైజ్ సంస్థ సైబర్ మోసాలపై వారం రోజులుగా ప్రజలకు అవగాహన కల్పిస్తుంది. శనివారం ముగింపు సందర్భంగా నుక్కడ్ పేరుతో వీధి నాటకాన్ని ప్రదర్శించారు. సైబర్ క్రైం బ్రాంచ్‌కు చెందిన డి.విజయ్‌కుమార్ ఈ ప్రచారాన్ని ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఐపీఎస్ అధికారి మహేందర్ రాథోడ్ ఉద్యోగులకు పలు సూచనలు చేశారు. అనంతరం సైబర్ క్రైంపై వెబ్‌సైట్‌ను ప్రారంభించారు. పూజాచౌటియా, గ్రీష్మా షా దోషి, మితాలి బదోటారియా, మోస్మిజైన్ ప్రదర్శించిన వీధి నాటకం నుక్కడ్ ఆకట్టుకుంది.

కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు

కేపీహెచ్‌బీకాలనీ, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు (కిలో, రూపాయల్లో) ఇలా ఉన్నాయి. టమాటా 29, వంకాయ 23, బెండకాయ 45, పచ్చిమిర్చి 40, బజ్జిమిర్చి 40, కాకరకాయ 28, బీరకాయ 26, క్యాబేజీ 19, బీన్స్ 50, క్యారెట్ 50, గోబీపువ్వు 30, దొండకాయ 26, చిక్కుడు కాయ 35, గోరుచిక్కుడు 40, బీట్‌రూట్ 28, క్యాప్సికం 57, ఆలుగడ్డ 25, కీర 16, దోసకాయ 26, సొరకాయ 20, పొట్లకాయ 20, కంద 40, ఉల్లిపొరక 37, ఉల్లిగడ్డ 20, మామిడికాయ 15-20, అరటికాయ 10-11, చామగడ్డ 26, ముల్లంగి 6-8, చిలగడదుంప 40, గుమ్మడికాయ 50, నిమ్మకాయలు 12-16, మునగ కాయలు 20-25, పచ్చిబఠాణి 100, బొప్పాయి 40, పుట్టగొడుగులు 45, ఎండు మిర్చి 160, అల్లం 100, వెల్లుల్లి 160, చింతపండు 180, పండుమిర్చి 80, ఉసిరి 100, కరివేపాకు 80, పర్వల్ రూ.65, పల్లికాయ 70, లోబా 40, ఆ కాకరకాయ 105. పైన పేర్కొన్న ధరలు ఆదివారం ఉదయం 9.30గంటల వరకు అందుబాటులో ఉంటాయి.

కేసీఆర్ దీక్షతోనే తెలంగాణ

- ఎమ్మెల్యే కృష్ణారావు
- ఘనంగా దీక్షా దివస్

కూకట్‌పల్లి, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్షతోనే తెలంగాణ రాష్ట్రం వచ్చిందని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. దీక్షా దివస్‌ను పురస్కరించుకుని శనివారం మేడ్చల్ జిల్లా గండిమైసమ్మ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్సీ నవీన్‌కుమార్, బీఆర్ఎస్ కార్పొరేటర్లతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రత్యేక తెలంగాణ కోసం పదవులను తృణప్రాయంగా వదిలిపెట్టి, ఉద్యమ బాట పట్టిన కేసీఆర్ పోరాటాన్ని రాష్ట్ర ప్రజలెవరూ మరువరని అన్నారు. 14ఏళ్ల కేసీఆర్ పోరాటం వల్లనే తెలంగాణ సిద్ధించిందన్నారు. తొలి ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టిన కేసీఆర్ పదేళ్లలో ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేశారని గుర్తు చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ కో ఆర్డినేటర్ సతీష్ అరోరా, బీఆర్ఎస్ కార్పొరేటర్లు ముద్దం నర్సింహ యాదవ్, జూపల్లి సత్యనారాయణ, ఆవుల రవీందర్‌రెడ్డి, పండాల సతీష్‌గౌడ్, మాజీ కార్పొరేటర్ తూము శ్రవణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ తల్లి విగ్రహానికి క్షీరాభిషేకం..

దీక్షా దివస్‌ను పురస్కరించుకుని శనివారం తెలంగాణ తల్లి విగ్రహానికి బాలానగర్ కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డితో కలిసి ఎమ్మెల్యే కృష్ణారావు క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ బాలానగర్ నాయకులు పాల్గొన్నారు.



బాలానగర్‌లో తెలంగాణ తల్లి విగ్రహానికి క్షీరాభిషేకం చేసిన కూకట్‌పల్లి ఎమ్మెల్యే కృష్ణారావు

ఓల్డుబోయినపల్లిలో..

స్వరాష్ట్ర సాధన కోసం ప్రాణాలు పణంగా పెట్టిన నాయకుడు కేసీఆర్ అని ఓల్డుబోయినపల్లి కార్పొరేటర్ ముద్దం నర్సింహ యాదవ్ కొనియాడారు. దీక్షా దివస్‌ను పురస్కరించుకుని శనివారం ఓల్డుబోయినపల్లిలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో కేసీఆర్ చిత్ర పటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు ఇర్ఫాన్‌బాయ్, కార్యదర్శి హరినాథ్, మహిళా అధ్యక్షురాలు లలిత, బోయినపల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఉదయ్, నాయకులు జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

దీక్షా దివస్‌కు తరలివెళ్లిన బీఆర్ఎస్ శ్రేణులు

హైదర్‌నగర్: మేడ్చల్‌లోని బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో జరగనున్న దీక్షా దివస్ వేడుకలకు బీఆర్ఎస్ శ్రేణులు శనివారం భారీగా తరలివెళ్లారు. అంతకుముందు ఆల్విన్‌కాలనీ డివిజన్ వై జంక్షన్ వద్ద ఉన్న తెలంగాణ తల్లి విగ్రహానికి బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్‌రావు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు.



వివేకానందనగర్ డివిజన్ పార్టీ కార్యాలయం వద్ద బీఆర్ఎస్ జెండాను ఎగురవేస్తున్న కార్పొరేటర్ మాధవరం రోజాదేవి



ఓల్డుబోయినపల్లిలో కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న కార్పొరేటర్ నర్సింహ యాదవ్

- దీక్షా దివస్ వల్లనే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిందని వివేకానందనగర్ కార్పొరేటర్ మాధవరం రోజాదేవి అన్నారు. శనివారం బీఆర్ఎస్ డివిజన్ పార్టీ కార్యాలయం వద్ద పార్టీ జెండాను ఆమె ఆవిష్కరించారు. అనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి గండిమైసమ్మ చౌరస్తాలోని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయానికి వెళ్లారు.

మహిళ మెడలోని బంగారు గొలుసు అపహరణ

మియాపూర్, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): ద్విచక్రవాహనంపై వచ్చిన గుర్తుతెలియని వ్యక్తి రోడ్డుపై నడిచివెళ్తున్న మహిళ మెడలోనుంచి బంగారం గొలుసు అపహరించిన ఘటన మియాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. సీఐ శివప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం.. మియాపూర్ మయూరీనగర్ కాలనీకి చెందిన బంగారం అమూల్య కాలనీలోని మ్యూజికల్ అకాడమీలో ఉద్యోగం చేస్తోంది. శనివారం కాలనీ లోని వెలాస్టిన్ పాఠశాలలో ఆమె పేరెంట్స్ మీటింగ్ ముగించుకుని పనిచేస్తున్న అకాడమీకి నడుచుకుంటూ వెళ్తుంది. మార్గమధ్యలో గుర్తు తెలియని దుండగుడు ద్విచక్రవాహనంపై వెనుక నుంచి వచ్చి అమూల్య మెడలో ఉన్న 4 తులాల బంగారు గొలుసు లాక్కొని పారిపోయాడు. వెంటనే బాధితురాలు మియాపూర్ పోలీసులకు సమాచారం అందించడంతో పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

డివిజన్ అభివృద్ధికి నిధులివ్వండి

- జడ్సీని కోరిన కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి

గచ్చిబౌలి, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): గచ్చిబౌలి డివిజన్ అభివృద్ధికి నిధులివ్వాలని కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి జోనల్ కమిషనర్ హేమంత్ బోర్ఖడేను కోరారు. శనివారం జడ్సీ కార్యాలయంలో ఆయనను కలిశారు. రాయదుర్గం, ఖాజాగూడ, నానక్‌రాంగూడ, కేశవనగర్, నేతాజీనగర్, నల్లగండ్ల హుడాకాలనీలలో సీసీ రోడ్లు దెబ్బతిన్నాయని, చిన్నపాటి వర్షానికి గుంతల్లో నీరు నిలిచి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆయనకు వివరించారు. అదేవిధంగా డివిజన్ పరిధిలో రోడ్లను విస్తరించాలని కోరారు. స్పందించిన జడ్సీ పనులకు సంబంధించి అంచనాలు రూపొందిస్తామని, నిధులు మంజూరు కోసం చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా

బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం ప్రారంభం

గచ్చిబౌలి, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): కొండాపూర్ డివిజన్ న్యూహఫీజ్‌పేటలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు అలావుద్దీన్‌పటేల్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన డివిజన్ పార్టీ కార్యాలయాన్ని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేసి పార్టీకి పునర్‌వైభవం తీసుకురావాలని పిలుపునిచ్చారు. ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషిచేయాలని సూచించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



భిక్ష స్వీకరిస్తున్న అయ్యప్పమాలధారులు, భక్తులు

అయ్యప్పస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

చందానగర్, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): చందానగర్ కేఎస్ఆర్ ఎన్‌క్లేవ్‌లోని అయ్యప్పస్వామి ఆలయంలో శనివారం విశేష పూజలు నిర్వహించారు. ఉదయం స్వామివారికి పంచామృతాభిషేకం, అర్చనలు,హోమం తదితర కార్యక్రమాలు నిర్వహించారు. మధ్యాహ్నం స్వాములకు, భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో ప్రసాద్‌గురుస్వామి,ఆలయ ప్రధాన అర్చకుడు కమలాకర్‌శర్మ పాల్గొన్నారు.

వెంకటేశ్వరస్వామి ఆలయంలో..

చందానగర్ వెంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ప్రత్యేక పూజలు చేశారు. అలివేలుమంగ, పద్మావతి సమేత వెంకటేశ్వరస్వామికి పంచామృతాభిషేకాలు, అర్చనలు, హోమం, పుష్పాలంకరణ అనంతరం కల్యాణం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు. హోప్ ఫౌండేషన్ కార్యాలయం హుడాకాలనీలో శనివారం వెంకటేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు చేశారు. మధ్యాహ్నం భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు.

భక్తిశ్రద్ధలతో భగవద్గీత పారాయణం

చందానగర్, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): భగవద్గీత జయంతిని పురస్కరించుకొని చందానగర్ కేఎస్ఆర్ ఎన్‌క్లేవ్‌లోని అయ్యప్పస్వామి ఆలయంలో శనివారం భక్తులు భగవద్గీత పారాయణం చేశారు. ఈ సందర్భంగా ప్రసాద్ గురుస్వామి మాట్లాడుతూ.. భగవద్గీత పారాయణంతో మనుషుల్లో మార్పు వస్తుందన్నారు. మనుషులు సన్మార్గంలో నడిచేందుకు నాడు శ్రీకృష్ణుడు స్వయంగా ఉపదేశించాడన్నారు. సంకుచిత స్వభావం నుంచి విముక్తులు అవుతారన్నారు. మానవ వికాసానికి పరిపూర్ణమైన మార్గదర్శిలా భగవద్గీత పనిచేస్తుందని, ప్రతి ఒక్కరూ భగవద్గీత గురించి తెలుసుకోవాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, అయ్యప్పస్వాములు, భక్తులు పాల్గొన్నారు.



జెండా ఊపి రన్‌ను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు తదితరులు

విద్యార్థులకు 2కే రన్

హైదర్‌నగర్, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): హైదర్‌నగర్ డివిజన్ శ్రీచైతన్య స్కూల్ నిజాంపేట్ రోడ్డు బ్రాంచ్ ఆధ్వర్యంలో శనివారం ఫిట్ ఇండియా మూమెంట్ 2కే రన్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా హాజరై జెండా ఊపి రన్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. ఇలాంటి కార్యక్రమాలతో విద్యార్థులు వ్యాయామానికి అలవాటు పడతారని, ఆరోగ్యకరమైన జీవనశైలిని అవలంబించడానికి ప్రేరణ పొందుతారన్నారు. అలాగే క్రమశిక్షణ, జట్టుగా పనిచేయడం వంటి విలువలు నేర్చుకుంటారని చెప్పారు. కార్యక్రమంలో స్కూల్ ఏజీఎం శివరామకృష్ణ, ఆర్ఐ పద్మజ, ఆర్ శ్రీనివాస్‌రెడ్డి, జోనల్ కో-ఆర్డినేటర్ మురళీకృష్ణ, ప్రిన్సిపాల్ సింధూష, డీన్ సునీల్, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కారు ఢీకొని ట్యాంకర్ డ్రైవర్ మృతి

హైదర్‌నగర్, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): కారు ఢీకొన్న ఘటనలో ట్యాంకర్ డ్రైవర్ మృతి చెందాడు. ఈ సంఘటన కేపీహెచ్‌బీ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఉప్పల్‌కు చెందిన బండి సంతోష్‌కుమార్(44) స్టాన్లీ ఇంజనీరింగ్ కళాశాలలో బస్సు డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. బతుకుదెరువు కోసం శుక్రవారం రాత్రి ట్యాంకర్ డ్యూటీ చేయడానికి కూకట్‌పల్లి వెళ్లాడు. శనివారం వేకువజామున 5 గంటల సమయంలో కేపీహెచ్‌బీ మెట్రోస్టేషన్ వద్ద స్టేషన్‌కు చెందిన సంపులో నీరు పోస్తుండగా వెనుక నుంచి వేగంగా వచ్చిన కారు అదుపుతప్పి సంతోష్‌ను ఢీ కొట్టింది. తీవ్ర గాయాలపాలైన సంతోష్ అక్కడిక్కడే మృతి చెందాడు. స్థానికులు కారు నడుపుతున్న సాయికిరణ్(27) అనే యువకుడిని పట్టుకుని పోలీసులకు అప్పగించారు. పోలీసులు సాయికిరణ్‌కు బ్రీత్ ఎనలైజర్ పరీక్ష నిర్వహించగా మద్యం తాగినట్లు గుర్తించారు. సంతోష్ భార్య మంజుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఫొటోగ్రాఫర్‌గా పనిచేసే సాయికిరణ్ చాంద్రాయణగుట్టకు చెందిన సీఆర్‌పీఎఫ్ ఎస్ఐ కొడుకు అని, తమకు న్యాయం చేయాలని బాధితులు పోలీసులను కోరారు.

కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు

కేపీహెచ్‌బీకాలనీ, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు (కిలో, రూపాయల్లో) ఇలా ఉన్నాయి. టమాటా 29, వంకాయ 23, బెండకాయ 45, పచ్చిమిర్చి 40, బజ్జిమిర్చి 40, కాకరకాయ 28, బీరకాయ 26, క్యాబేజీ 19, బీన్స్ 50, క్యారెట్ 50, గోబిపువ్వు 30, దొండకాయ 26, చిక్కుడు కాయ 35, గోరుచిక్కుడు 40, బీట్‌రూట్ 28, క్యాప్సికం 57, ఆలుగడ్డ 25, కీర 16, దోసకాయ 26, సొరకాయ 20, పొట్లకాయ 20, కంద 40, ఉల్లిపొరక 37, ఉల్లిగడ్డ 20, మామిడికాయ 15-20, అరటికాయ 10-11, చామగడ్డ 26, ముల్లంగి 6-8, చిలగడదుంప 40, గుమ్మడికాయ 50, నిమ్మకాయలు 12-16, మునగ కాయలు 20-25, పచ్చిబఠాణి 100, బొప్పాయి 40, పుట్టగొడుగులు 45, ఎండు మిర్చి 160, అల్లం 100, వెల్లుల్లి 160, చింతపండు 180, పండుమిర్చి 80, ఉసిరి 100, కరివేపాకు 80, పర్వల్ రూ.65, పల్లికాయ 70, లోబా 40, ఆ కాకరకాయ 105. పైన పేర్కొన్న ధరలు ఆదివారం ఉదయం 9.30గంటల వరకు అందుబాటులో ఉంటాయి.

ట్రక్ పార్కు వేలానికి రంగం సిద్ధం..!

కూకట్‌పల్లిలో 16 ఎకరాల విస్తీర్ణంలో ట్రక్‌పార్కు

- వేలం వద్దంటున్న ప్రజాప్రతినిధులు, స్థానికులు
- క్రీడా మైదానాలకు కేటాయించాలంటున్న ఎమ్మెల్యే



కూకట్‌పల్లి, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): కేపీహెచ్‌బీ (కూకట్‌పల్లి హౌసింగ్‌బోర్డు) తరహాలో కూకట్‌పల్లిలో ముంబయి జాతీయ రహదారికి ఆనుకుని 16 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ట్రక్ పార్కు స్థలాన్ని వేలం వేసేందుకు హుడా అధికారులు రంగం సిద్ధం చేస్తున్నారు. డిసెంబర్ 5న బహిరంగ వేలం వేయడానికి హుడా అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్టు వినికిడి. ఇందుకు ఎకరా ధర రూ.75కోట్లుగా నిర్ధారించినట్టు సమాచారం. విషయం తెలుసుకున్న ప్రజాప్రతినిధులు, స్థానికులు ట్రక్ పార్కు స్థలాన్ని వేలం వేయొద్దంటున్నారు. ట్రక్ పార్కు స్థలంపై ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు స్పందించారు. ఈ స్థలాన్ని పచ్చని పార్కులు, క్రీడా మైదానాలకు వినియోగించాలని అధికారులకు సూచించారు.

భారీ వాహనాల కోసం..

కూకట్‌పల్లి నడిబోడ్డున ముంబయి జాతీయ రహదారికి ఆనుకుని ఉన్న ట్రక్ పార్కు 16 ఎకరాల విస్తీర్ణంలో ఉంది. దేశంలోని నలుమూలల నుంచి ముంబయి జాతీయ రహదారి మీదుగా వచ్చిన భారీ ట్రక్కులు, లారీలు, ట్రావెల్స్, ఇతర భారీ వాహనాలు ఈ ట్రక్‌పార్కులో పార్కింగ్ చేసుకునేలా అధికారులు ఏర్పాట్లు చేశారు. దీంతో ఎక్కడెక్కడ నుంచి వచ్చే భారీ వాహనాలు ట్రక్ పార్కులో పార్కింగ్ చేసి డ్రైవర్లు సేద తీరేవారు. ఇప్పటి వరకు బాగానే ఉన్నా ట్రాఫిక్ ఇబ్బందులవుతున్నాయన్నా సాకు చూపి అధికారులు ట్రక్ పార్కు స్థలం వేలానికి సిద్ధమవుతున్నారు.

పటాన్‌చెరుకు ట్రక్ పార్కు..

హైదరాబాద్‌కు వచ్చే వందలాది వాహనాలు, ట్రక్కులతో ట్రాఫిక్ చిక్కులు వస్తున్నాయని గ్రహించిన ప్రభుత్వం పటాన్‌చెరువు సమీపానికి ట్రక్ పార్కును మారుస్తున్నారు. ఇదే అదునుగా భావించిన హుడా అధికారులు ట్రక్ పార్కు స్థలాన్ని వేలం వేయడానికి సిద్ధమవ్వడమే కాదు అందుకు తేదీ కూడా ఫిక్స్ చేశారు. ఎకరా రూ.75కోట్లుగా నిర్ధారించి డిసెంబర్ 5న వేలం వేయనున్నారు. మరో రెండు రోజుల్లో నోటిఫికేషన్ కూడా ఇస్తారని ప్రచారం జరుగుతుంది. కూకట్‌పల్లి నడిబొడ్డున్న ఉన్న ఈ స్థలాన్ని వేలం వేయొద్దని స్థానికులు, ప్రజాప్రతినిధులు ఇప్పటికే పలుమార్లు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

ఎన్టీఆర్ హయాంలో 33 ఎకరాలు కేటాయింపు..

1985లో నందమూరి తారాకరామారావు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో కూకట్‌పల్లి, మూసాపేట గ్రామాల పరిధిలో ఉన్న 121-141, 146-148, 155 - 157 సర్వే నంబర్లలో ఉన్న 33ఎకరాల 23గుంటల భూమిని ట్రక్‌పార్కుకు కేటాయించారు. అనంతరం 2006లో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో సుమారు 10 ఎకరాల స్థలాన్ని మెట్రో క్యాష్ అండ్ క్యారీ సంస్థకు 99 ఏళ్లకు లీజుకు ఇచ్చారు.



కూకట్‌పల్లిలో ఉన్న ట్రక్ పార్కు

ప్రజాప్రయోజనాలకు కేటాయించండి



కూకట్‌పల్లిలో ఎటు చూసిన బహుళ అంతస్తులు వెలిశాయి. కాంక్రీట్ జంగల్‌గా మారిన ఈ ప్రాంతంలో అందరికీ అనువైన స్థలంలో ఉన్న ట్రక్‌పార్కు వేలం వేసే నిర్ణయాన్ని పూర్తిగా వ్యతిరేకిస్తున్నాం. ఈ స్థలాన్ని పిల్లలు, యువకులు ఆడుకునేందుకు క్రీడా మైదానం కోసం, అలాగే సీనియర్ సిటిజన్స్ సేద తీరేందుకు పచ్చని పార్కుల కోసం స్థలాన్ని కేటాయించాలి. కూకట్‌పల్లి నియోజకవర్గ ప్రజల ప్రయోజనాలకు మాత్రమే ఈ స్థలాలను కేటాయించాలి.

- మాధవరం కృష్ణారావు, కూకట్‌పల్లి ఎమ్మెల్యే



పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్ హమీద్‌పటేల్



చెరువు ప్రాంతాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే గాంధీ తదితరులు

మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట

- ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ

గచ్చిబౌలి, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): నియోజకవర్గంలోని ప్రతీ కాలనీలో మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేస్తున్నామని పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. శనివారం కొండాపూర్ డివిజన్ పరిధిలోని బంజారా బస్తీ కాలనీలో రూ.19.90లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులకు కార్పొరేటర్ హమీద్‌పటేల్‌తో కలిసి ఎమ్మెల్యే గాంధీ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అభివృద్ధి పనులు నాణ్యత ప్రమాణాలతో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. సీఎం మార్గదర్శకత్వంలో, మంత్రి శ్రీధర్‌బాబు సహకారంతో నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామన్నారు. సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని ఎమ్మెల్యే గాంధీ పేర్కొన్నారు.

చెరువు అభివృద్ధి పనుల పరిశీలన..

మియాపూర్, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): మల్లిగవాడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేపడుతున్న పనులతో ఖైదమ్మకుంట చెరువు సుందరవనంగా మారుతుందని ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. చెరువు వద్ద జరుగుతున్న పనులను శనివారం ఇంజనీరింగ్ విభాగం అధికారులు, సీనియర్ నాయకుడు బాలింగ్ గౌతమ్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాబోయే వర్షాకాలం లోపు పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. చెరువు కట్ట పటిష్ఠం, మురుగు నీరు కలవకుండా చెరువు చుట్టూ కాల్వల నిర్మాణం, ఫెన్సింగ్, అలుగు మరమ్మతులు, వాకింగ్ ట్రాక్ ఏర్పాటు వంటి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. చెరువుల పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. కార్యక్రమంలో ఇరిగేషన్ ఏఈ రాజశేఖర్, శ్రీదేవి, ప్రతాప్, జలమండలి మేనేజర్ శ్రీహరి, సుదేశ్, సాదిక్ పాల్గొన్నారు.

మహిళ మెడలోని బంగారు గొలుసు అపహరణ

మియాపూర్, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): ద్విచక్రవాహనంపై వచ్చిన గుర్తుతెలియని వ్యక్తి రోడ్డుపై నడిచివెళ్తున్న మహిళ మెడలోనుంచి బంగారం గొలుసు అపహరించిన ఘటన మియాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. సీఐ శివప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం.. మియాపూర్ మయూరీనగర్ కాలనీకి చెందిన బంగారం అమూల్య కాలనీలోని మ్యూజికల్ అకాడమీలో ఉద్యోగం చేస్తోంది. శనివారం కాలనీ లోని వెలాస్టిన్ పాఠశాలలో ఆమె పేరెంట్స్ మీటింగ్ ముగించుకుని పనిచేస్తున్న అకాడమీకి నడుచుకుంటూ వెళ్తుంది. మార్గమధ్యలో గుర్తు తెలియని దుండగుడు ద్విచక్రవాహనంపై వెనుక నుంచి వచ్చి అమూల్య మేడలో ఉన్న 4 తులాల బంగారు గొలుసు లాక్కొని పారిపోయాడు. వెంటనే బాధితురాలు మియాపూర్ పోలీసులకు సమాచారం అందించడంతో పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



మహాధర్నా కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న టీయూడబ్ల్యూజే నాయకులు, జర్నలిస్టులు

జర్నలిస్టుల హక్కుల సాధనకు పోరాడతాం

హైదర్‌నగర్, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): జర్నలిస్టుల హక్కులు, సమస్యల పరిష్కారం కోసం టీయూడబ్ల్యూజే ప్రభుత్వంతో పోరాడుతుందని సంఘం మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు గడ్డమీది బాలరాజు అన్నారు. కూకట్‌పల్లి ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో శనివారం కేపీహెచ్‌బీ కాలనీ రోడ్డు నంబర్ 1లోని గాంధీ విగ్రహం వద్ద జర్నలిస్ట్ మహాధర్నా కరపత్రాన్ని రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు మామిడాల రవీందర్‌రెడ్డితో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బాలరాజు మాట్లాడుతూ.. నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం, నేటి కాంగ్రెస్ ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యలను గాలికి వదిలేశాయని మండిపడ్డారు. ఎన్నికల సమయంలో జర్నలిస్టులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం డిసెంబరు 3న సమాచార కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు, హెల్త్ కార్డులు, ఇళ్ల స్థలాలను వెంటనే మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని బాలరాజు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా క్రమశిక్షణ కమిటీ కన్వీనర్ పరమేష్, కూకట్‌పల్లి ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు కరీమ్, జిల్లా నాయకడు గంగరాజు, రాము, చంద్రకుమార్, హరిబాబు, ప్రవీణ్, సాగర్‌రెడ్డి, రాజు, వెంకటేష్, రాకేష్, హరి, వెంకటేష్, హరికృష్ణ, ఆనంద్, చంద్రకాంత్‌రెడ్డి, శ్రీకాంత్, పవన్, మారుతిసాగర్, సోమిరెడ్డి, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

డివిజన్ అభివృద్ధికి నిధులు కేటాయించాలి

- జడ్‌సీ హేమంత్ బోర్ఖడేను కోరిన కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి

గచ్చిబౌలి, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): గచ్చిబౌలి డివిజన్‌లో మౌలిక వసతుల కల్పనకు సహకరించాలని కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి జోనల్ కమిషనర్ హేమంత్ బోర్ఖడేను కోరారు. శనివారం జోనల్ కార్యాలయంలో ఆయనను కలిసి డివిజన్ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కోరారు. రాయదుర్గం, ఖాజాగూడ, కుమ్మరిబస్తీ, నానక్‌రాంగూడ, కేశవనగర్, నేతాజీనగర్, నల్లగండ్ల హుడాకాలనీలలో సీసీ రోడ్లు దెబ్బతిన్నాయని, చిన్నపాటి వర్షానికి గుంతల్లో నీరు నిలిచి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆయనకు వివరించారు. అదేవిధంగా డివిజన్ పరిధిలో రోడ్లను విస్తరించాలని కోరారు. స్పందించిన జడ్‌సీ పనులకు సంబంధించి అంచనాలు రూపొందిస్తామని, నిధులు మంజూరు కోసం చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తిరుపతి, రాజు, శ్రీను, గోవింద తదితరులు పాల్గొన్నారు.



జడ్‌సీకి వినతిపత్రం అందజేస్తున్న కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి తదితరులు



తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



వివేకానందనగర్ డివిజన్ పార్టీ కార్యాలయం వద్ద బీఆర్ఎస్ జెండాను ఎగురవేసిన కార్పొరేటర్ రోజాదేవి

ఘనంగా బీఆర్ఎస్ దీక్షా దివస్

హైదర్‌నగర్, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): దీక్షా దివస్ సందర్భంగా ఆల్విన్‌కాలనీ డివిజన్ వై జంక్షన్ వద్ద ఉన్న తెలంగాణ తల్లి విగ్రహానికి బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఎర్రబెల్లి సతీష్‌రావు పూలమాలలు వేశారు. అనంతరం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. అక్కడి నుంచి మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జరుగుతున్న దీక్షా దివస్ కార్యక్రమానికి పార్టీ నాయకులతో కలిసి వెళ్లారు.

కార్పొరేటర్ రోజాదేవి ఆధ్వర్యంలో..

మాజీ సీఎం కేసీఆర్ చేపట్టిన దీక్షతోనే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైందని వివేకానందనగర్ కార్పొరేటర్ మాధవరం రోజాదేవి అన్నారు. శనివారం దీక్షా దివస్ సందర్భంగా డివిజన్ పార్టీ కార్యాలయంలో బీఆర్ఎస్ జెండాను ఎగురవేశారు. అనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి గండిమైసమ్మ చౌరస్తాలోని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయానికి తరలివెళ్లారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

హైటెక్‌సిటీ, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ డాక్టర్ మహేందర్ రాథోడ్ ప్రజలకు సూచించారు. సామాజిక బాధ్యతలో భాగంగా హైటెక్ సిటీ సత్వ నాలెడ్జ్ సిటీలోని టంపెస్టు అడ్వర్‌టైజ్ సంస్థ సైబర్ మోసాలపై వారం రోజులుగా ప్రజలకు అవగాహన కల్పిస్తుంది. శనివారం ముగింపు సందర్భంగా నుక్కడ్ పేరుతో వీధి నాటకాన్ని ప్రదర్శించారు. సైబర్ క్రైం బ్రాంచ్‌కు చెందిన డి.విజయ్‌కుమార్ ఈ ప్రచారాన్ని ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఐపీఎస్ అధికారి మహేందర్ రాథోడ్ ఉద్యోగులకు పలు సూచనలు చేశారు. అనంతరం సైబర్ క్రైంపై వెబ్‌సైట్‌ను ప్రారంభించారు. పూజాచౌటియా, గ్రీష్మా షా దోషి, మితాలి బదోటారియా, మోన్సిజైన్ ప్రదర్శించిన వీధి నాటకం నుక్కడ్ ఆకట్టుకుంది.



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న మహేందర్ రాథోడ్

నేడు ఉచిత యోగా తరగతులు ప్రారంభం

కేపీహెచ్‌బీకాలనీ, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): వేదాశ్రమ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత ధ్యాన, యోగ, ఆయుర్వేద శిక్షణ తరగతులు నేటి నుంచి ప్రారంభమవుతాయని నిర్వాహకులు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. కేపీహెచ్‌బీ మూడో ఫేజ్‌లోని వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయ ప్రాంగణంలో ఈ నెల 30 నుంచి పది రోజుల పాటు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు వారు పేర్కొన్నారు. ఆదివారం సాయంత్రం 6 గంటలకు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు హాజరై శిక్షణ తరగతులను ప్రారంభిస్తారని తెలిపారు. ఈ అవకాశాన్ని కేపీహెచ్‌బీ పరిసర ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు సూచించారు.



ఆడిట్ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా.చందన

ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో అకడమిక్ ఆడిట్

కేపీహెచ్‌బీకాలనీ, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం అకడమిక్ ఆడిట్ నిర్వహించారు. ప్రిన్సిపాల్ డా.నక్కా చందన ఆధ్వర్యంలో బడంగ్‌పేట్ ప్రిన్సిపాల్ డా.ప్రసాద్, ఇబ్రహీంపట్నం సీనియర్ అధ్యాపకులు డా.సురేష్ 2022-23, 2023-24 విద్యా సంవత్సరాలకు సంబంధించి అకడమిక్ ఆడిట్ కార్యక్రమం నిర్వహించారు. న్యాక్ అక్రిడేషన్‌కు వెళ్లాల్సిన ఆవశ్యకతను గుర్తు చేశారు. కళాశాలలో మౌలిక వసతులు, విద్యార్థులకు మెరుగైన బోధన కోసం ఫ్యాకల్టీతో సమీక్షించి, ఆడిట్ కమిటీ ఇచ్చిన సూచనలు, సలహాలను పరిగణలోకి తీసుకొని అమలు చేస్తామని ప్రిన్సిపాల్ చందన పేర్కొన్నారు. కార్యక్రమంలో వైస్‌ప్రిన్సిపాల్ డా.కరుణాకర్, అకడమిక్ కోఆర్డినేటర్ సాయి పాల్గొన్నారు.

IN THE COURT OF HON'BLE IX ADDITIONAL CHIEF JUDGE, CITY CIVIL COURT, AT: HYDERABAD
ARB. O. P. NO. 80 OF 2024

BETWEEN:
Smt. C K Deepthy. ...Petitioner
And
M/s Atriya Real Infra and Others. ...Respondents

To,
1.M/s Atriya Real Infra, Rep by its authorised person
M. Srinivasa Varma S/o M.V. Bhima Raju Having an office at 8-2-293/A/a/2 and A/a/2/1,
Plot No 227, Road No 2, Banjara Hills, Hyderabad, **Also, at**
M/s Atriya Real Infra,Rep by its authorised person
The Squar Kakatiya Hills, Guttal Begumpet, Kavuri hills
Jubilee Hills, Hyderabad.3 **Also, at**
M/s Atriya Real Infra,Rep by its authorised person
M. Srinivasa Varma S/o M.V. Bhima Raju Plot no. 233, Linoy Lumina, Avenue-2, Road No.5,
Kakatiya Hills, Guttala Begumpet Madhapur, Hyderabad.
2, Rama Krishna Srinivas Varma M, H.No.7-1-621/330, Flat no. 503/ Crown Residency, S.R. nagar, Behind Goutami Vidya Dhamam School Ameerpet, Hyderabad, **Also, at**
Rama Krishna Srinivas Varma M,FLAT NO. 203, Vignan Towers Vijaya Buildings, A S Raju Nagar, Hyderabad,.
3.Raghavendra Prasad Jonnalagadda ,H.No. 8-2-191/261, G3 80B and 81B Vangalarao Nagar, Khairtabad, Hyderabad
Also, at
D.NO. 8-2-19L/26L G3 808 and B1B, Vengalarao nagar, Hyderabad,

Whereas the above-named petitioner has instituted the above Arbitration O.P. against you, seeking interim measures for recovery of the outstanding, admitted, and undisputed amount of 18,43,072/- (Rupees Eighteen Lakhs Forty-Three Thousand and Seventy-Two only), along with the admitted monthly interest of 1,15,192/- (Rupees One Lakh Fifteen Thousand One Hundred and Ninety-Two only), you are hereby summoned to appear before the above Hon'ble court, on the 29/12/2025 at 10:30 A.M., either in person or by a pleader duly instructed and able to answer all material questions relating to the above suit.
in default of your appearance the above matter will be heard & determined in your absence.

(By order of the Hon'ble court)

Sd/- Macherla Santhosh Advocate
3-4-759/B, Second floor, above Rushil's Pharmacy Hyderabad 500027.



మహా పడిపూజ

చింతల్‌లో గురుస్వామి శ్రీకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన అయ్యప్పస్వామి మహాపడిపూజకు స్థానిక ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ హాజరై పూజలు చేశారు. నియోజకవర్గ ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని అయ్యప్ప స్వామిని వేడుకున్నాని తెలిపారు. పార్టీ శ్రేణులు, భక్తులు పాల్గొన్నారు.

కుత్బుల్లాపూర్, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి)

ఐలా అధ్యక్షుడి ఆధ్వర్యంలో..

పేట్‌బషీరాబాద్, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): రంగారెడ్డినగర్ డివిజన్‌లోని గాంధీనగర్ పారిశ్రామికవాడలో ఐలా అధ్యక్షుడు స్వామిగౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన అయ్యప్ప పడిపూజ మహోత్సవానికి ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరై స్వామివారి పూజలు నిర్వహించారు. అయ్యప్ప స్వాముల నృత్యాలు, శరణు ఘోషతో ఆ ప్రాంతమంతా మార్మోగింది. భక్తులు పెద్ద ఎత్తున పడిపూజను తిలకించి, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. బీఆర్ఎస్ నాయకులు, ఐలా అసోసియేషన్ సభ్యులు, పారిశ్రామికవేత్తలు పాల్గొన్నారు.

చింతల్‌లో తాగునీరు రోడ్డుపాలు



చింతల్‌లోని టీబీఆర్ మోడల్ స్కూల్ సమీపంలో తాగునీటి పైప్‌లైన్ వాల్వ్ నుంచి నీరు లీకవుతోంది. నీటి సరఫరా వదిలినప్పుడల్లా నీరంతా రోడ్డుపై పారుతూ వృథాగా పోతోంది. వాల్వ్‌కు మరమ్మతులు చేయించి నీటి వృథాను అరికట్టాలని సంబంధిత అధికారులను స్థానికులు కోరుతున్నారు.

- (కుత్బుల్లాపూర్-ఆంధ్రజ్యోతి)

హెచ్ఏఎల్ కాలనీలో..



షాపూర్‌నగర్, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): పైప్‌లైన్ల లీకేజీల కారణంగా ప్రజలకు చేరాల్సిన తాగునీరు రోడ్డుపాలవుతోంది. గాజులరామారం డివిజన్ హెచ్ఏఎల్‌కాలనీ కమాన్ సమీపంలో ప్రధాన రహదారిపై మెయిన్ పైపులైన్ లీకేజీ అయి తాగునీరు సుమారు కిలోమీటర్ వరకు రోడ్డుపై పారింది. పైపులైన్ల లీకేజీల కారణంగా తాగునీరు సకాలంలో గుర్తించి లీకేజీలను అరికట్టాలని పలువురు కోరుతున్నారు.

‘ప్రభుత్వ భూమిలో ఆక్రమణలను తొలగించాలి’

దుండిగల్, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని మల్లంపేటలోని సర్వే నెం.258లోని 4 ఎకరాల 5 గుంటలు, సర్వే నం. 55లోని ఒక ఎకరం ప్రభుత్వ భూమిలో వెలిసిన ఆక్రమణలను తొలగించి, ఆ భూమిని స్వాధీనం చేసుకొని ప్రభుత్వ పాఠశాల లేక రైతు బజార్, బస్సు డిపో ఏర్పాటు కోసం కేటాయించాలని నిజాంపేట మున్సిపాలిటీ బీజేపీ మాజీ అధ్యక్షుడు ఆకుల సతీష్, నాయకుడు ఆంజనేయులు కోరారు. ఈ మేరకు వారు శనివారం దుండిగల్ మండల తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు.



షాపులోంచి ఎగిసి పడుతున్న మంటలు

వీల్ అలైన్‌మెంట్ షాపులో అగ్నిప్రమాదం

పేట్ బషీరాబాద్, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి) : ప్రమాదవశాత్తు వీల్ అలైన్‌మెంట్ షాపులో అర్ధరాత్రి అగ్నిప్రమాదం సంభవించింది. జీడిమెట్ల డివిజన్‌లోని రాఘవేంద్రకాలనీలోని సన్ రైజ్ వాటర్ వాష్ అండ్ వీల్ అలైన్‌మెంట్ షాపును ప్రదీప్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి గత కొన్నేళ్లుగా నడిపిస్తున్నారు. శుక్రవారం రాత్రి రోజూ మాదిరిగానే షాపును బంద్ చేసి ఇంటికి వెళ్లారు. అర్ధరాత్రి తర్వాత షాపులోంచి మంటలు రావడం గమనించిన స్థానికులు షాపు యజమానులకు ఫోన్ చేసి ప్రమాద విషాయాన్ని చెప్పారు. షాపులో టైర్లు ఉండటంతో మంటలు వేగంగా విస్తరించాయి. మంటలు, దట్టమైన పొగ రావడంతో పేట్‌బషీరాబాద్ పోలీసులకు, జీడిమెట్ల అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. నాలుగు ఫైర్ ఇంజిన్ల సహాయంతో మంటలను అదుపులోకి తెచ్చాయి. ఈ ప్రమాదంలో షాపులో ఉన్న కొత్త టైలర్లు, ఇతర సామగ్రి పూర్తిగా దగ్ధమైంది. దాదాపు కోటి రూపాయల ఆస్తి నష్టం వాటిల్లిందని నిర్వాహకుడు తెలిపారు. ప్రమాదం జరిగినప్పుడు ఆ ప్రాంతంలో ఎవరు లేకపోవడంతో పెను ప్రమాదం తప్పిందని స్థానికులు తెలుపుతున్నారు. ఇలాంటి దుకాణాలను నివాసాల మధ్య పెట్టకుండా చూడాలని కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు అధికారులను కోరారు.



రోడ్డు పక్కన తిష్టవేసిన పందులు

పందుల సంచారంతో ప్రమాదాలు

గాజులరామారం, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): రోడ్లపై పందులు గుంపుగా సంచరిస్తుండటంతో పాదచారులు, ద్విచక్ర వాహనదారులు భయాందోళనకు గురవుతున్నారు. గాజులరామారం డివిజన్‌లోని కమలమ్మ కాలనీ నుంచి దేవేందర్‌నగర్‌కు వెళ్లే మార్గంలో వినాయకుడి ఆలయ సమీపంలో పందులు పెద్ద సంఖ్యలో రోడ్లపైనే తిష్ట వేసి వాహనదారులకు అడ్డుగా రావడంతో ప్రమాదాలకు గురవుతున్నారు. దీనికి తోడు చుట్టు పక్కల బస్తీల ప్రజలు తమ ఇళ్లల్లో వెలువడిన చెత్తను తీసుకొచ్చి, రోడ్డు పక్కన పడవేయడంతో ఆ చెత్తలో ఉన్న ఆహారం కోసం పందులు గుంపులుగా వచ్చి చేరుతున్నాయని, అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని స్థానికులు వారి తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వర్షం వస్తే పైకాలనీల నుంచి వచ్చే వరద నీరు రోడ్డుపై పారడంవల్ల అందులో పందులు పొర్లాడుతున్నాయి. వాటిని వెళ్ల గొట్టేందుకు సమీపంలోని ఇళ్లవారు ప్రయత్నిస్తే వారిపై దాడికి యత్నిస్తున్నాయని స్థానికులు చెప్తున్నారు. అలాగే మహాదేవపురం నుంచి మొదలుకొని దేవేందర్‌నగర్ వినాయకునిగుడి వరకు ఇదే సమస్య ఉందని, పందుల యజమానులు ఎక్కడో ఉంటూ వాటిని ఇక్కడ వదిలి వెళ్తున్నారని, దీనిపై ఎవ్వరికి ఫిర్యాదు చేయాలో తెలియడం లేదని పలువురు తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పందుల సమస్యను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

పాడైపోయినా పట్టించుకోరా?

- బతుకమ్మబండలో పాడైపోయిన చేతి పంపులు
- రోడ్డు, ఇళ్ల సమీపంలో ఉండటంతో ఇబ్బందులు



బతుకమ్మబండలో రోడ్డుకు అడ్డంగా ఉన్న చేతి పంపు



ఇళ్ల మధ్యలో ఉన్న చేతి పంపు

గాజులరామారం, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి) : ఒకప్పుడు బస్తీవాసుల దాహార్తిని తీర్చిన చేతి పంపులు నేడు నిరుపయోగంగా మారడమే కాకుండా జనం రాకపోకలకు అడ్డుగా మారాయి. రోడ్ల విస్తరణ, తదితర కారణాల వల్ల ప్రస్తుతం ఈ చేతి పంపులు ఇళ్ల, రోడ్ల సమీపానికి రావడంతో స్థానికుల రాకపోకలకు ఇబ్బంది కలుగుతోంది. గాజులరామారం, దేవేందర్‌నగర్‌లోని బతుకమ్మ బండలో సుమారు 10 చేతి పంపులు నిరుపయోగంగా మారాయి. అవి ప్రధాన మూలమలుపులు, ఇళ్ల గోడలు, రోడ్డు మధ్యలో ఉండడం వల్ల స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. పిల్లలు ఆడుకునేందుకు వెళ్లి, చేతి పంపులను కొడుతూ గాయాలపాలవుతున్నారని మహిళలు వాపోతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిరుపయోగంగా ఉన్న చేతి పంపులను గుర్తించి, వాటిని ఇంకుడు గుంతలుగా మార్చేందుకు సిద్ధమైంది.

కాగా, ఇప్పటికే పలు బస్తీలు, కాలనీల్లో ఉన్న వాటికి ఎటువంటి మరమ్మతు పనులు చేపట్ట లేదు. ఇంటింటికి మిషన్ భగీరథ కింద తాగు నీరు వస్తుండడం వల్ల ఇవి వాడేవారే లేరని, బతుకమ్మ బండ వాసులు తెలుపుతున్నారు. అధికారులు స్పందించి, వీటిని తొలగించాలని కోరుతున్నారు.



సీసీఎస్ పోలీస్ స్టేషన్ స్థలం పరిశీలన

గాజులరామారం పరిధిలోని దేవేందర్‌నగర్ సర్వే నెంబరు 342లోని ప్రభుత్వం భూమిలో సీసీఎస్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు కోసం రెవెన్యూశాఖ కేటాయించిన 2 ఎకరాలు స్థలాన్ని సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి జాయింట్ సీపీ గజారావు భూపాల్‌తో కలిసి శనివారం పరిశీలించారు. సీపీ వెంట మేడ్చల్ డీసీపీ కోటిరెడ్డి, ఏసీపీలు, సీఐలు ఉన్నారు. - (గాజులరామారం, ఆంధ్రజ్యోతి)

గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం స్వాధీనం

పేట్‌బషీరాబాద్, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైన ఘటన పేట్‌బషీరాబాద్ పోలీసు స్టేషన్ పరిధిలోని గుండ్లపోచంపల్లిలో శనివారం జరిగింది. పోలీసు కథనం ప్రకారం.. గుండ్లపోచంపల్లి ప్రెస్టేజ్ పార్కు సమీపంలో నిర్మిస్తున్న బ్రిడ్జిపై గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం ఉందని స్థానికులు ఈనెల 28వ తేదీన రాత్రి పెట్రోలింగ్ పోలీసులకు సమాచారం అందించారు. పోలీసుల ఘటనా స్థలానికి వెళ్లి స్థానికులను ఆరా తీయగా మృతుడి వివరాలు తెలియరాలేదు. గుర్తు తెలియని వ్యక్తి మృతిగా కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం గాంధీ ఆసుపత్రికి తరలించి దర్యాప్తు చేస్తున్నారు. కాగా, మృతుడి వయస్సు సుమారు 50-55 సంవత్సరాల మధ్య ఉంటుందని, ఒంటిపై బ్లాక్ కలర్ టీ షర్ట్, గ్రే కలర్ ఉన్ని దుస్తులు ఉన్నాయని పోలీసులు తెలిపారు. అతను చనిపోయి నాలుగైదు రోజులు కావచ్చని భావిస్తున్నారు. మృతుడి వివరాలు ఎవరికైనా తెలిస్తే పేట్‌బషీరాబాద్ పోలీసు స్టేషన్‌లో సంప్రదించాలని పోలీసులు కోరారు.



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఐపీఎస్ అధికారి మహేందర్ రాథోడ్

అవగాహనతోనే సైబర్ నేరాల నియంత్రణ

హైటెక్‌సిటీ, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): అవగాహనతోనే సైబర్ నేరాల నియంత్రణ సాధ్యమని ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ డాక్టర్ మహేందర్ రాథోడ్ ప్రజలకు సూచించారు. సామాజిక బాధ్యతలో భాగంగా హైటెక్ సిటీ సత్వ నాలెడ్జ్ సిటీలోని టంపెస్టు అడ్వర్టైజ్ సంస్థ సైబర్ మోసాలపై వారం రోజులుగా ప్రజలకు అవగాహన కల్పిస్తుంది. శనివారం ముగింపు సందర్భంగా నుక్కడ్ పేరుతో వీధి నాటకాన్ని ప్రదర్శించారు. సైబర్ క్రైం బ్రాంచ్‌కు చెందిన డి.విజయ్‌కుమార్ ఈ ప్రచారాన్ని ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఐపీఎస్ అధికారి మహేందర్ రాథోడ్ ఉద్యోగులకు పలు సూచనలు చేశారు. అనంతరం సైబర్ క్రైంపై వెబ్‌సైట్‌ను ప్రారంభించారు. పూజాచౌటియా, గ్రీష్మా షా దోషి, మిథాలి బదోటారియా, మోస్మిజైన్ ప్రదర్శించిన వీధి నాటకం నుక్కడ్ ఆకట్టుకుంది.



టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన సలహాదారు వేం నరేందర్‌రెడ్డిలను శనివారం మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు కూన శ్రీశైలంగౌడ్ మర్యాదపూర్వకంగా కలిశారు. టీపీసీసీ అధ్యక్షుడిని కలిసిన వారిలో కొంపల్లి మాజీ సర్పంచ్ జిమ్మి దేవేందర్, కాంగ్రెస్ నాయకులు ఉన్నారు. -(షాపూర్‌నగర్, ఆంధ్రజ్యోతి)



సమాచారహక్కు చట్టంపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న మధుబాబు

సమాచారహక్కు చట్టంపై అవగాహన కలిగి ఉండాలి

షాపూర్‌నగర్, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): సమాచార హక్కు చట్టంపై ప్రతి ఒక్కరికి అవగాహన అవసరమని ప్రపంచ మానవ హక్కుల సమితి జాతీయ డైరెక్టర్ మధుబాబు చికిలే అన్నారు. ప్రపంచ మానవ హక్కుల సమితి, బ్లూక్రీసెంట్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న హక్కుల పక్షోత్సవాల్లో భాగంగా నాలుగో రోజు కార్యక్రమాన్ని సూరారం డివిజన్ రాజీవ్ గాంధీనగర్‌లోని గీతాంజలి హైస్కూల్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా రాజ్యాంగ ప్రవేశిక, సమాచారహక్కు చట్టం,జాతీయ న్యాయసేవాధికార చట్టంపై మధుబాబు అవగాహన కల్పించారు. మహిళలకు, పేదలు, బాలలు, కార్మికులకు న్యాయ సేవధికార సంస్థలు ఉచిత న్యాయ సహాయం అందించాలన్నారు. ఉచిత న్యాయ సహాయం కోసం ప్రజలు 15100కు సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో హెల్పింగ్ హార్ట్ సొసైటీ వ్యవస్థాపకుడు తూటే విజయ్‌కుమార్, పాఠశాల కరస్పాండెంట్ మహిపాల్‌రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రీ ప్రైమరీ టీచర్లకు ముగిసిన శిక్షణ

కూకట్‌పల్లి, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): ప్రాథమిక పాఠశాలలకు అనుబంధంగా ఉన్న ప్రీ ప్రైమరీ పాఠశాలలో విద్యార్థులకు చక్కని విద్య అందించాలని మేడ్చల్ జిల్లా క్వాలిటీ కో ఆర్డినేటర్ రవీందర్‌రాజు సూచించారు. కూకట్‌పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రీ ప్రైమరీ టీచర్లకు నిర్వహించిన ఐదు రోజుల శిక్షణ శనివారంతో ముగిసింది. ముగింపు కార్యక్రమానికి హాజరైన రవీందర్‌రాజు టీచర్లకు పలు సూచనలు చేశారు. పూర్వ ప్రాథమిక పాఠశాలలో పిల్లల సంఖ్య పెంచేలా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. ఏఎంఓ అయ్యన్న, కూకట్‌పల్లి ఎంఈఓ కిషన్, డీఆర్‌పీసీ స్వాతిరెడ్డి, స్వప్న పాల్గొన్నారు.



ఎంపీ ఈటల రాజేందర్‌తో భగత్‌సింగ్‌నగర్ సంక్షేమ సంఘం సభ్యులు

కాలనీలో మౌలిక సదుపాయాలు కల్పించండి

- ఎంపీ ఈటలకు సంక్షేమ సంఘం నాయకుల వినతి

కుత్బుల్లాపూర్, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): చింతల్ డివిజన్ భగత్‌సింగ్‌నగర్ కాలనీ సంక్షేమ సంఘం నూతన అధ్యక్ష, కార్యదర్శులు పచ్చిమట్ల నరేందర్‌గౌడ్, ప్రతాప్‌రెడ్డిలు శనివారం మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్‌ను ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా భగత్‌సింగ్‌నగర్‌లో సగం వరకే సీసీ రోడ్డు వేయించారని, మిగతా రోడ్డును కూడా వేయించాలని ఎంపీని కోరారు. అదే విధంగా కాలనీలో మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. స్పందించిన ఎంపీ ఈటల త్వరలోనే కాలనీలోని సమస్యలకు పరిష్కారం చూపుతానని హామీ ఇచ్చారని అధ్యక్షుడు నరేందర్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రాఘవులు, డా.నాగభూషణం, జితేందర్‌రెడ్డి, కె.రాములు, వెంకట్‌రెడ్డి, ఈశ్వర్, ప్రదీప్‌రెడ్డి, కె.నాగరాజు, వై.ప్రవీణ్‌కుమార్ గౌడ్ పాల్గొన్నారు.



ఉద్యోగ విరమణ సత్కారం

కుత్బుల్లాపూర్ సర్కిల్ సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్‌రెడ్డి ఉద్యోగ విరమణ కార్యక్రమం శనివారం సర్కిల్ సుచిత్రలోని ఓ హోటల్‌లో జరిగింది. ఎమ్మెల్యే కేపీ వివేకానంద్, ఉప కమిషనర్‌లు నర్సింహ, మల్లారెడ్డి హాజరై శ్రీనివాస్‌రెడ్డి దంపతులను ఘనం సత్కరించారు. కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. -(కుత్బుల్లాపూర్,ఆంధ్రజ్యోతి)

కారు ఢీకొని ట్యాంకర్ డ్రైవర్ మృతి

హైదర్‌నగర్, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): కారు ఢీకొన్న ఘటనలో ట్యాంకర్ డ్రైవర్ మృతి చెందాడు. ఈ సంఘటన కేపీహెచ్‌బీ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఉప్పల్‌కు చెందిన బండి సంతోష్‌కుమార్(44) స్టాన్లీ ఇంజనీరింగ్ కళాశాలలో బస్సు డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. బతుకుదెరువు కోసం శుక్రవారం రాత్రి ట్యాంకర్ డ్యూటీ చేయడానికి కూకట్‌పల్లి వెళ్లాడు. శనివారం వేకువజామున 5 గంటల సమయంలో కేపీహెచ్‌బీ మెట్రోస్టేషన్ వద్ద స్టేషన్‌కు చెందిన సంపులో నీరు పోస్తుండగా వెనుక నుంచి వేగంగా వచ్చిన కారు అదుపుతప్పి సంతోష్‌ను ఢీ కొట్టింది. తీవ్ర గాయాలపాలైన సంతోష్ అక్కడిక్కడే మృతి చెందాడు. స్థానికులు కారు నడుపుతున్న సాయికిరణ్(27) అనే యువకుడిని పట్టుకుని పోలీసులకు అప్పగించారు. పోలీసులు సాయికిరణ్‌కు బ్రీత్ ఎనలైజర్ పరీక్ష నిర్వహించగా మద్యం తాగినట్లు గుర్తించారు. సంతోష్ భార్య మంజుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఫొటోగ్రాఫర్‌గా పనిచేసే సాయికిరణ్ చాంద్రాయణగుట్టకు చెందిన సీఆర్‌పీఎఫ్ ఎస్ఐ కొడుకు అని, తమకు న్యాయం చేయాలని బాధితులు పోలీసులను కోరారు.

కేసీఆర్‌ను మరోమారు సీఎంను చేయాలి

- ‘దీక్ష దివస్’లో పార్టీ శ్రేణులకు బీఆర్ఎస్ విప్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ పిలుపు



కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు తదితరులు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే వివేకానంద్

దుండిగల్, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి) : బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను మరోమారు ముఖ్యమంత్రిని చేసే వరకు ప్రతి నాయకుడు, కార్యకర్త దీక్షగా పని చేయాలని బీఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ పిలుపునిచ్చారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గండిమైసమ్మలోని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా పార్టీ కార్యాలయంలో జిల్లా పార్టీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ఆధ్వర్యంలో జరిగిన దీక్షా దివస్‌కు ఆయన మాజీ మంత్రి మల్లారెడ్డి, ఎమ్మెల్సీ నవీన్‌రావు, ఎమ్మెల్యేలు మాధవరం కృష్ణారావు, బండారి లక్ష్మారెడ్డి, మర్రి రాజశేఖర్‌రెడ్డి, పార్లమెంట్ ఇన్‌చార్జి రాగిడి లక్ష్మారెడ్డి, ఎంబీసీ మాజీ చైర్మన్ నందికంటి శ్రీధర్‌లతో కలిసి హాజరై కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వివేకానంద్ మాట్లాడుతూ, అడుగడుగునా అవమానాలు, వివక్షతకు గురైన తెలంగాణ ప్రాంతం ప్రత్యేక రాష్ట్ర సాధనతోనే అభివృద్ధి చెందుతుందని కేసీఆర్ కార్యదీక్ష చేపట్టడంతోనే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఆవిర్భవించింద న్నారు. పదేళ్ల కాలంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రస్థానంలో నిలిపిన నేతగా కేసీఆర్ నిలిచారన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో కేసీఆర్‌ను ముఖ్యమంత్రిని చేసే వరకు ప్రతి ఒక్కరం సైనికుల్లా పని చేయాలని నాయకులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అంతకు ముందు తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా పరిధిలోని బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, మహిళా నాయకులు పాల్గొన్నారు.

తెలుగు యూనివర్సిటీలో ‘దీక్షా దివస్’



పాల్గొన్న దూదిమెట్ల బాలరాజు తదితరులు

నిజాంపేట, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): బాచుపల్లిలోని తెలుగు విశ్వవిద్యాలయం ఆవరణలో బీఆర్ఎస్‌వీ విద్యార్థి నాయకుల ఆధ్వర్యంలో శనివారం దీక్షా దివస్‌ను ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన షీప్ అండ్ గోట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ దూదిమెట్ల బాలరాజు యాదవ్, ఇతర విద్యార్థులతో కలిసి కేసీఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో తెలంగాణ తల్లి విగ్రహ రూపశిల్పి, యూనివర్సిటీ అధ్యాపకుడు బీవీఆర్ చారి, బీఆర్ఎస్‌వీ రాష్ట్ర నాయకుడు శ్రీను నాయక్, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అధ్యక్షుడు అఖిల్, ఉపాధ్యక్షుడు కుర్ర ప్రవీణ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



గండిమైసమ్మకు తరలిన నాయకులు

మేడ్చల్- మల్కాజిగిరి జిల్లా గండిమైసమ్మలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జరిగిన దీక్షా దివస్ కార్యక్రమానికి గాజులరామారం డివిజన్ బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు పెద్ద సంఖ్యలో తరలి వెళ్లారు. ముందుగా దేవేందర్‌నగర్, బతుకమ్మబండ, తెలంగాణ తల్లి విగ్రహం వద్ద కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేసి వెళ్లారు.

- (గాజులరామారం, ఆంధ్రజ్యోతి)



కుత్బుల్లాపూర్ నుంచి..

కుత్బుల్లాపూర్ డివిజన్ నుంచి మాజీ కార్పొరేటర్ కేఎం గౌరీష్ ఆధ్వర్యంలో దీక్షా దివస్‌కు తరలివెళ్తున్న డివిజన్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు.

-(కుత్బుల్లాపూర్, ఆంధ్రజ్యోతి)